APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 24-01-2025 | సంపుటి : 15 | సంచిక : 191 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఇదేం విదానం! 2లో



రాజకీయ విమర్శలు బంద్ 2లో



## ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

- హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో ఒప్పందాలా?
- ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస–్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పం దాలు జరిగాయి. అయితే

మిగతా 2వ పేజీలో...

# మేమేం గాజులేసుకోలే!

- సరైన రీతిలోనే బుద్ధి చెబుతాం
- పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- కాంగ్రెస్ ఇంచార్జ్ కాటాతో విభేదాలు
- మహిపాల్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక
- కాంగ్రెస్ కార్యకర్తల దుశ్చర్యను అధిష్టానంకు చెప్తా



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** పఠాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌లో విభేదాలు తారాసా–ుయికి చేరుకున్న నేపథ్యం.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్ మధ్య వర్గపోరు తాజాగా రోడ్డెక్కింది. మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా గురువారం (జనవరి 23) కాటా శ్రీనివాస్ గౌడ్ అనుచరులు ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాటా అనుచరులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ క్యాంప్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పటాన్ చెరు క్యాంప్ ఆఫీస్ ముట్టడిపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సీరియస్?గా రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దుశ్చర్యను అధిష్టానం

మిగతా 2వ పేజీలో...

## గూడెంకు కాంగ్రెస్ బిగ్‌షాక్

- రోడ్డెక్కిన హస్తం నేతలు
- సేవ్ కాంగ్రెస్ సేవ్ పటాన్‌చెరు అంటూ ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం నినాదాలు
- పటాన్‌చెరు చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా
- కాంగ్రెస్ నేతలను బూతులు తిట్టారని గూడెంపై ఆరోపణలు

2లో




# బాగనే పట్టుకొచ్చిండ్లు!

- దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ
- రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు
- ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550ల ఉద్యోగాలు
- బాగా పనిచేసిన తెలంగాణ రైజింగ్ నినాదం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌తో మరింత ఆకర్షణ
- పెట్టుబడుల్లో రికార్డు నమోదు చేసిన రేవంత్ బృందం




**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. 16 ప్రముఖ కంపెనీలు సుమారు రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ప్రా–జెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు దావోస్ పర్యటనలో పాల్గొన్నారు. దాదాపు నాలుగురోజుల పర్యటనలో సిఎం రేవంత్ బృందం బిజీగా గడిపింది. అనేక కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులను ఆకర్శించింది. తెలంగాణ రైజింగ్ నినాదాం బాగా కలసివచ్చింది. అలాగే హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్ ఇమేజ్ కూడా పనికి వచ్చింది. దీంతో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూ–పాయి. ప్రధానంగా 6 ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు.



3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు ఏర్పాటు చేయనుంది.. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు. 7వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడికి అమెజాన్ ముందుకు రావడం విశేషం. ఇకపోతే కంట్రోల్

మిగతా 2వ పేజీలో...



## రాహుల్ గాంధీకి సుస్తీ

### ఢిల్లీ ఎన్నికల ప్రచారం రద్దు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్ని కల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకు న్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్‌లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ

మిగతా 2వ పేజీలో...

# ప్రపంచానికి మార్గదర్శిగా భారత్

- పలు కంపెనీలతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు
- వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- కాగ్నిజెంట్ నుంచి త్వరలో శుభవార్త
- సీఈవో రవికుమార్‌తో మంత్రి లోకేశ్ భేటీ



**అమరావతి- నీలగిరివార్త :** ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. భారత దేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్టాం÷–రగ్ గా ఉందని, దావోస్ లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారు. మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తా అని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మె–ుత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉ న్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోంద న్నారు. వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్ కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా

మిగతా 2వ పేజీలో...

# హవ్వ.. హవ్వ!

- కొడుకు ఇంటిపన్ను కట్టకపోతే తల్లికి పింఛన్ ఇవ్వరా?
- అన్యాయం, అమానుషమంటూ హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం
- నంనూరులో 15 మంది వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త:** తనకు డిసెంబర్ నెల పింఛన్ ఇవ్వలేదని నంనూర్‌కు చెందిన డోకె చుక్కమ్మ మీడియాకు తెలిపారు. అన్యాయం, అమానుషం అంటూ అధికారులపై తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లాలో తాజాగా వృద్ధాప్య పింఛన్ డబ్బుల్ని ఇంటి పన్నులో జమ చేశారని హరీశ్ రావుకి దినపత్రికలో వచ్చిన ఓ వార్త ద్వారా తెలిసింది.దీనిపై హరీశ్ రావు ఎక్స్‌లో స్పందిస్తూ కొడుకు ఇంటి పన్ను కట్టకపోతే అతడి తల్లికి వృద్ధాప్య పింఛన్ ఇవ్వకపోవడం ఏంటని? నిలదీశారు. సర్కారు తీసుకుంటున్న నిలదీశారు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చుపెట్టేలా ఉన్నాయని హరీశ్ రావు చెప్పారు. ఇలా పింఛన్ గా వచ్చే వాటిని సైతం ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే మరి ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది

మిగతా 2వ పేజీలో...

# రేషన్‌కార్డులపై అంతా అయోమయం

- నిరంతరం కొనసాగించాలని సర్కారు నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా గొడవల మధ్య సాగుతున్న సభలు
- సభలు ప్రారంభం కాని హైదరాబాదు పరిస్థితేంటో?
- కొరకరాని కొయ్యగా పథకాల లబ్ధిదారుల ఎంపిక



**చెన్నూరి అన్వేషి, బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుంచి రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించేందుకు ముహూర్తం గా నిర్ణయించింది. ఈ దిశగా ఇప్పటికే గ్రామ బస్తీ సభలు నిర్వహిస్తోంది. రేషన్ కార్డుల దరఖాస్తుల కు వస్తున్న స్పందనతో ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని నిర్ణయించింది. తాజా సభల్లో ఇచ్చే దరఖాస్తులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రులు చెబుతున్నారు. ఇక,ఇదే సమయం లో హైదరాబాద్ లో మాత్రం రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మరింత ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తోంది.

**సభలు ప్రారంభం కాని హైదరాబాదు**

రేషన్ కార్డుల జారీ పైన ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ – బస్తీ సభలు నిర్వహిస్తున్నారు. కానీ, ఇప్పటికీ ఇంకా హైదరాబాద్ లో మాత్రం సభలు ప్రారంభం కాలేదు. దీంతో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26వ తేదీ నుంచి హైదరాబాద్ లో మొదలు అవుతుందా లేదా అనే సందేహాలు మొదలయ్యాయి. కొంత ఆలస్యం అయినా అర్హులు అందరికీ రేషన్ కార్డులు అందిస్తా మని ప్రభుత్వంచెబుతోంది. పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయి. అయితే, ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో...



## పిరాయింపుల కేసు మార్చికి వాయిదా

- 20వ తేదీన విచారించనున్న హైకోర్టు
- ఎమ్మెల్యేల అనర్హతపై కేఏ పాల్ పిటిషన్
- హైకోర్టు తీర్పుపై స్పందన లేదని బీఆర్ఎస్ మరో పిటిషన్
- కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని న్యాయస్థానం దృష్టికి

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటీషన్ తదుపరి విచారణను హైకోర్టు మార్చి 20వ తేదీకి

మిగతా 2వ పేజీలో...

# పదేళ్లు పడుకుని ఇప్పుడు విమర్శలా

- రేషన్ కార్డులు ఇస్తామంటే అడ్డుకోవడమా
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**యాదగిరిగుట్ట- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. గతంలో ఒక్క కార్డు కూడా ఇవ్వలేని వారు ఇవ్వాళ ప్రజల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని, పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డత గులుతున్నారని మంత్రి ఘాటుగా స్పం దించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు. అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయా లని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాటు అధికారంలో ఉండి రైతులకు రుణ మాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి

మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం 24-1-2025
03



# విద్యార్థినీలకు నోట్ బుక్స్, పెన్సిల్లు, పెన్నులు, పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల మండలంలోని అయినముక్కల గ్రామం ఎస్సీ. పాలెం వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము లో గురువారము రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినీలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, నోట్ ప్యాడ్స్, ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ఉపాధ్యాయులు సిబ్బంది, కూటమి నాయకులు, టి.ఎన్. టి.యు.సి.ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ మండల కన్వీనర్ కేతి. మురళి, దొడ్డ. శేషాద్రి, బట్టు. రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగిలి. పిచ్చయ్య, పొందుగుల. రామిరెడ్డి , బోళ్ల. బాలకృష్ణారెడ్డి, ఏసులు, ఎస్.కె. మంజు, షేక్. వలి, సుబ్బారెడ్డి, మౌలాలి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ( టిడిపి), డాక్టర్, మన్నెం రవీంద్రకు పెళ్లికి రమ్మని వివాహ ఆహ్వాన పత్రిక షేక్ జాకీర్ హుస్సేన్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, డాక్టర్, మన్నెం రవీంద్రకు, గురువారము పెళ్లికి రమ్మని వివాహ ఆహ్వాన పత్రికను పెద్ద దోర్నాల మండల టిడిపి ముస్లిం మైనార్టీ యువ నాయకుడు. షేక్.జాకీర్ హుస్సేన్ అందజేశారు. జనవరి 30 తేదీన గురువారము శుక్ర న్న జరుగును, 31వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు దోర్నాల జమియా మసీదులో నిఖా జరుగును. మధ్యాహ్నము ఒంటిగంటకు శ్రీశైలం రోడ్ లోని బొగ్గరపు మణికంఠ శేఖర్ కళ్యాణ మండపంలో ఒలిమా జరుగును. కావున నూతన దంపతులను ఆశీర్వదించాలని షేక్ జాకీర్ హుస్సేన్ కోరారు.

# కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమాన్ని సందర్శించిన జానపద కవి, కళాకారుడు గోరేటి వెంకన్న



పెద్ద దోర్నాల నీలగిరి వార్త. జనవరి 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, వై. చెర్లోపల్లి. మోట్ల మల్లికార్జున పురము నందు కాశి నాయన, అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమాన్ని హైదరాబాద్ పట్టణమునకు చెందిన ప్రముఖ జానపద కవి, జానపద కళాకారుడు, గోరేటి. వెంకన్న గురువారము సందర్శించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామిని, కాశి నాయనను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జానపద కళాకారుడు, కవి గోరేటి. వెంకన్న మాట్లాడుతూ కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ ఆశ్రమానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు, పాదాచార్యులకు, ప్రయాణికు లందరూ ఈ కాశి నాయన ఆశ్రమం లో నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమము అందరికీ అందుబాటులో ఉన్నది. కావున ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని. ఆశ్రమాన్ని గొప్పగా అభివృద్ధి చెందేందుకు నా వంతు సహ సహకారము అందిస్తాను అన్నారు. నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గంటవాని పల్లె గ్రామం సర్పంచ్ ఎక్కంటి. వెంకటేశ్వర్ రెడ్డి, దొందేటి. వెంకటేశ్వర్ రెడ్డి, దొందేటి. లింగారెడ్డి, బట్టు. శివారెడ్డి, బొట్టుకు.లక్ష్మయ్య, కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా. లోకేష్ జన్మదిన వేడుకలు: ఎరిక్షన్ బాబు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాలోని బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా. లోకేష్ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు, ఘనంగాఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి.ఎరిక్షన్ బాబు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంపించేసి.నారా. లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టు విద్యాసంస్థల యజమాన్యం, బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డి, కళాశాల సిబ్బంది, టిడిపి కూటమి నాయకులు, జనసేన పార్టీ నాయకులు కేతి మురళి, దొడ్డ శేషాద్రి, సుబ్బారెడ్డి, వలి, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్యూట్ బేస్ కవాతు ప్రాంగణంను ఆవిష్కరించిన రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 23:

మెదక్ జిల్లా పోలీస్ కార్యాల యం వద్ద కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ కి పుష్పగు చ్ఛంతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్,అనంతరం సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకం తో ప్రారంభించారు.తదుపరి పోలీస్ కవాతులో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్.వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్.మాట్లాడుతూ

మెదక్ జిల్లాకు మంచి పరేడ్ గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు. పోలీసులు క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుందని చెప్పారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రభుత్వం దగ్గరకు తీసుకువెళ్తానన్నారు. సరెండర్ లివులు బిల్లుల కోసం 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగిందని చెప్పారు.ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపా రు.మీకోసం నేనున్నాను అని మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు.ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుం టే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారని అన్నారు.ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు అని వివరించారు. నక్సల్స్ సమస్యల మీద నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు పటిష్టంగా ఉంది టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి అన్నారు. అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారు.గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలలో సంఘటన స్థలాలకు చేరుకుంటారన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు.రాష్ట్రంలో 100 కు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబా టులో ఉన్నాయి అని వివరించారు.ఏ సమస్య ఉన్న వందకు డయల్ చేయాలి. సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్ గురి ఆయితే వెంటనే 1930 కాల్ చేయాలని అని చెప్పారు. సైబర్ క్రైమ్ తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశాం అని



చెప్పారు.300 కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నము అని తెలిపారు. ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు,మెదక్ ఎంపీ యం.రఘునందన్ రావు,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,మల్టీ జోన్ ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్, ఐజీపి యం.రమేష్ ఐపిఎస్ అధికారులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

**నా జీవితంలో మైలురాయి!**

**ఓట్లేసి గెలిపించిన రైతుల రుణం తీర్చుకుంటా**

**డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు గాను 1800.62 కోట్ల రూపాయలు మంజూరు**

**జీవో నెంబర్ 11 విడుదల**

**ప్రతి రైతు కళ్ళలో ఆనందం వెల్లివిరియాలు**

**తన జీవితం ధన్యమైంది**

**ఇంతకన్నా ఆనందం మరొకటి ఉండదు**

**మొదటి శాసనసభలో ప్రాజెక్టులపై మాట్లాడే అవకాశం దొరికింది**

**నియోజకవర్గంలోని అన్ని లిప్టు ఇరిగేషన్లు పూర్తి చేసి 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరు అందిస్తా**

దేవరకొండ నీలగిరి వార్త



నల్లగొండ జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులను రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ టన్నల్ ప్రారంభించినప్పటికీ 10 సంవత్సరాలలో తట్టడు మట్టి సైతం తీయని బి.ఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రాజెక్టుల వద్ద కుర్చీలు వేసుకొని పూర్తి చేస్తామని ఎన్నికల వాగ్దానాలు చేసి రెండుసార్లు నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం ఏదుళ్ళనుండి నీళ్లను మళ్లించి చేపట్టబోయే లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ప్రభుత్వం 18 కోట్ల 62 లక్షల రూపాయలను విడుదల చేస్తూ జీవోను ప్రకటించడం పట్ల ఆయన గురువారం క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఎంపీ రఘువీర్ రెడ్డి, లతోపాటు జిల్లా ఇన్చార్జ్ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితం ధన్యమైందని... నా జీవితంలో ఇది ఒక మైలురాలి రాయిగా నిలిచిపోతుందని... తెలిపారు. మొట్టమొదటి శాసనసభ సమావేశాలలో తనకు ప్రాజెక్టులపై మాట్లాడే అవకాశం ఇచ్చారని డిండి లిఫ్ట్ స్కీంకు ఏదుళ్ళ నుండి నీటిని తీసుకువచ్చేటువంటి ప్రక్రియని స్పష్టంగా తెలియజేశానని తెలిపారు. గత ప్రభుత్వం రిజర్వాయర్లను కట్టి నీటిని ఎటు నుంచి తీసుకురావాలని సోయి లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. 10 సంవత్సరాలలో డిండి ప్రాజెక్టుకు పక్కన పెట్టిన కేసీఆర్ ఈనాడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టుల పట్ల చూపించిన శ్రద్ధ కారణంగానే నేడు దిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు మోక్షం కలిగిందని తెలిపారు. వీటితోపాటు తెలంగాణ లో ఉన్నటువంటి అనేక అసంతృప్తి ప్రాజెక్టులకు సైతం మోక్షం లభించనుందని తెలిపారు. నియోజకవర్గంలోని లిప్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను సైతం పూర్తిచేసి నియోజకవర్గం లో రెండు లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు దిండిలిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దేవరకొండ నియోజకవర్గానికి లక్ష ఎకరాలు మునుగోడు నియోజకవర్గానికి 1,50,000 ఎకరాల సాగు అయ్యేటువంటి అవకాశం ఉందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి నుండి అత్యధికంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిధుల కోసం తాపత్రయపడే పడినానని ముఖ్యమంత్రి ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని తనకు ఇంతకన్నా ఇంకా మరి పదవి గొప్ప కాదని ఈ ప్రాంత రైతుల రుణం తీర్చుకునేటువంటి అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, పార్లమెంట్ కన్వీనర్ ఎంఏ సిరాజ్ ఖాన్ పున్న వెంకటేశ్వర్లు, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరానికి ఏడాది

**దేవరకొండ పట్టణంలోని దేవాలయాల్లో మంగళహారతులు**

**వాసవి మహిళల ఆధ్వర్యంలో మంగళ హారతులు**

**ఆధ్యాత్మిక వైపు అందరూ అడుగులు వేయాలి**

**చీదెళ్ళ శ్రీదేవి**

దేవరకొండ నీలగిరి వార్త



అయోధ్యలో రామ మందిరం నిర్మించి ఏడాది పూర్తి కావడంతో పట్టణంలోని కోదండ రామాలయం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణానికి చెందిన వాసవి మహిళలు గురువారం మంగళహారతులు స్వామి వారికి అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన చీదెళ్ళ శ్రీదేవి మాట్లాడుతూ ప్రపంచమే గర్వించదగిన అయోధ్య రామ మందిరం చరిత్రలో నిలిచిపోయిందని నరేంద్ర మోడీ నేతృత్వంలో భవ్య రామ మందిరాన్ని భారతదేశ తోపాటు ప్రపంచవ్యాప్తంగా హిందూ భక్తుల అక్షింతలతో రామ జపం జపిస్తూ ప్రతి ఒక్క భక్తున్ని తట్టి ఆధ్యాత్మిక వైపు నడిపించిన గొప్ప ఆధ్యాత్మిక రామ మందిరం అయిన అయోధ్యలో నిర్మింప చేశారని ఆమె తెలిపారు నేటికీ ఏడాది పూర్తి అవ్వడంతో భారతదేశ వ్యాప్తంగా దేవాలయాల్లో మంగళహారతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# వివరాలకు డేటా ఎంట్రీ నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన ప్రజా పాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని అట్టి వివరాలు గ్రామ సభలు ఆమోదంతో, విచారణలు చేపట్టిన తరువాత డేటా ఎంట్రీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాలుగు పథకాలకు సంబంధించిన వాటిపై గ్రామ, వార్డు సభల్లో విచారణ చేపట్టిన పిదప వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరాలను పరిశీలించి డేటాను ఆన్ లైన్ లో పొందపరచాలని తెలిపారు. రేపటితో సభలు ముగిసిపోనుం డడంతో డేటా ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ నెల 26 నుండి పథకాలు ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ రోజు వరకు అయిన సభల్లో వచ్చిన వివరాలను పకడ్బందీగా ఆన్లైన్ లో ఎప్డేట్ చేయాలని అన్నారు. జిల్లాలో సమస్యలు తలెత్తకుండా గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నందులకు యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ఏఎస్పి పి. మౌనిక ఐపీఎస్

**గన్యా నాయక్ తండాలో ప్రజా పాలన గ్రామసభ**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎస్పీ పి.మౌనిక**



దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలనలో ప్రజలు దరఖాస్తు చేసుకొని ఎలిజిబుల్ లిస్టును గ్రామసభలో చదవడం ద్వారా పూర్తిస్థాయిలో ఆమోదం తెలపడం జరుగుతుందని ప్రజా ఆమోదమైన పాలన కోసం ప్రజా పాలన కొనసాగుతుందని గన్యా నాయక్ తండ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ అన్నారు. ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమానికి దేవరకొండ డివిజనల్ ఏ ఎస్ పి పి. మౌనిక ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజా పాలనలో అందేటువంటి నాలుగు సంక్షేమ పథకాలను సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొట్టమొదటిసారిగా తాండకు విచ్చేసిన ఏఎస్పీ పి. మౌనిక ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంతోష్, రాజు, లక్ష్మణ్ ,రమేష్ ,రామ్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఘనంగా కర్తవ్య బోద్ దివస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఏబిఆర్ఎస్ఎం అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ సూచన మేరకు. కర్తవ్య బోద్ దివస్ సందర్భంగా తపస్ కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన జెడ్పిహెచ్ఎస్ తిప్పాపూర్ (భిక్నూర్) పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులను భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక నేత సుభాష్ చంద్ర బోస్ అని పేర్కొన్నారు. వారిని ఆదర్శం గా తీసికొని, భావి తరాలు ఈ దేశంపట్ల, జాతీయ భావాన్ని కలిగి ఉండి భారత మాతను ఈ ప్రపంచం లో జగద్గురువు స్థానం లో నిలుపుటకు మనందరం కర్తవ్య దీక్ష చేపట్టిన నాయకులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ్ రెడ్డి , ప్రమోద్ రాజ్ ,ఉమారాని, విష్ణుప్రియ, సురేష్, అజ్జు, ఉషా, నందిని , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేతాజీకి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఇప్పపుల అజయ్ వంగళ శ్రీనివాస్ సాగరం వెంకట స్వామి గూడూరి మధు కూరగాయల కొమురయ్య కొక్కుల బాలకృష్ణ తోట రాజు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

# ఫైనాన్స్ వేధింపులతో యువకుడి ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బీబీపేట మండలం తుజాల్పూర్లో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ మూడేళ్ల క్రితం ఇంటి నిర్మాణం కోసం రూ. మూడు లక్షలను కామారెడ్డిలోని ఫైవ్ స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్లో రుణం తీసుకున్నాడు. మొదటినుంచి ఈఎంఐలు సక్రమంగా చెల్లిస్తున్నాడు. చివరి ఈఎంఐ రూ. 8వేలు చెల్లించడంలో జాప్యం కావడంతో ఫైనాన్స్ యాజమాన్యం సిబ్బంది ఐదు రోజులుగా ప్రవీణ్ ను వేధింపులకు గురి చేశారు. అంతేకాకుండా అతని ఇంటికి వెళ్లి దుర్భాషలాడుతూ సిబ్బంది వేధించారు. దీంతో మనోవేదనకు గురైన ప్రవీణ్గౌడ్ గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య అర్చన, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి పెద్ద ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబం వీధిన పడింది. ప్రవీణ్ గౌడ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీబీపేట పోలీసులు తెలిపారు.

# ప్రజాపాలన గ్రామసభలో ప్రోటోకాల్ వివాదం

### ఎంపీ బండి సంజయ్ ఫోటో లేదని బిజెపి శ్రేణుల వివాదం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ నూకలమర్రిలో జరిగినటు వంటి ప్రజాపాలన గ్రామసభలో ప్రోటోకాల్ వివాదం చోటుచేసుకుంది పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఫోటోను ఫ్లెక్సీలో పెట్టలేదని ఫోటో కాల్ ప్రకారం ఎంపీ ఫోటో ఉండాలని ఎమ్మార్వో ఎంపీడీవో ఇతర అధికారులను నూకలమర్రి బిజెపి నాయకులు గ్రామ సభలో ప్రశ్నించారు అలాగే ఇది గ్రామ సభల లేదు కాంగ్రెస్ పార్టీ సభల ఉంది అని బిజెపి నాయకులు నిలదీశారు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలుగానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే ఈ పథకాలను ముందుకు తీసుకొస్తున్నారు ప్రజలు గ్రహిస్తున్నారు కాంగ్రెస్ మోసాలకు సరైన సమాధానం చెప్తారని నూకలమర్రి బిజెపి నాయకులు అన్నారు.



నీలగిరి వార్త

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వచ్చేనెల మూడు ఫిబ్రవరి నాడు మహాధర్న పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ అన్నగారు జిల్లా అధ్యక్షులు పయ్యావుల శ్రీనివాస్ అన్న విచ్చేయడం జరిగింది స్థానిక కార్మిక నాయకులు కార్మికులు తో కలిసి మహా ధర్నా పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇజం చేయాలని ఆలోచిస్తుంది దాని వలన కార్మికుల సంక్షేమం కోసం ఉన్న కొన్ని లక్షల కోట్ల రూపాయలు దోచుకోవాలని చూస్తుందని మరియు కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలను కార్మికులకు అందకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది . ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్ సీనియర్ నాయకులు బెల్దార్ తుకారాం అన్నగారు కాంతారావు మేస్త్రి అన్నగారు గణేష్ మేస్త్రి సాయిలు మేస్త్రి గారు బత్తిని నవీన్ మహమ్మద్ ఖలీల్ దదితరులు పాల్గొనడం జరిగింది అని అబ్దుల్ రజాక్ తెలియజేయడం జరిగింది.

# టీయూడబ్ల్యూజే (ఐజేయు) మీడియా డైరీని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అలుపెరుగని పోరాటాలను కొనసాగిస్తున్న దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక యూనియన్ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. యూనియన్ 2025 నూతన డైరీని గురువారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన నివాసంలో జర్నలిస్టుల సమక్షంలో ఆవిష్కరించారు అనంతరం ఆది మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిఢ విల్లడంలో జర్నలిజమే ప్రధానమన్నారు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తేవడంలోనూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం లోనూ జర్నలిస్టులు చేస్తున్న కృషిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభినందించారు స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికీ జర్నలిస్టు సోదరులకూ ఎప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి దేవేందర్ రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు రేగుల దేవేందర్ జిల్లా కార్యదర్శి ముత్యం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి నుగూరి మహేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి తుపుకారి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల శ్రీధర్ సీనియర్ జర్నలిస్ట్ కలీం పాషా జిల్లా ఆర్గనైజింగ్ గంప రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పాల్గొన్నారు.

# ఆర్కే కళాశాలలో విజయవంతంగా మెగా జాబ్ మేళా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు ప్రముఖ ఎం.ఎన్.సి. కంపెనీలు అయినటువంటి విప్రో, జెన్పాక్ట్, టెక్ మహీంద్రా, క్యామెల్ క్యూ లాంటి ఐటి కంపెనీలు మరియు ఇతర మల్టి నేషనల్ కంపెనీలతో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో కళాశాల విద్యార్థులతో పాటు కామారెడ్డి,తదితర ప్రాంతాల నుండి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఈ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్లో పాల్గొనడం జరిగింది. ఇందులో 130 మందికి పైగా విద్యార్థులు షాట్ లిస్ట్ అవ్వడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో నియామక పత్రాలు అందజేస్తారని టీమ్ మేనేజర్ చందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టి.యు. సైన్స్ డీన్ %ఃడ% ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్తి మేడం ముఖ్య అతిథిగా విచ్చేసారు. వారు మాట్లాడుతూ ఆర్కే కాలేజీ, క్వాలిటీ ఎడ్యుకేషన్తో పాటు ఎంప్లాయిమెంట్ అవకాశాలు కల్పిస్తున్నందుకు అభినందనలు, అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్కే డిగ్రీ %ఃడ% పీజీ కళాశాల కరస్పాండెంట్ %ఃడ% సీఈవో డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆర్కే కళాశాల ఎల్లప్పుడు ముందుంటుందని మరియు మార్కులు ర్యాంకులు కార్పొరేట్ ఉద్యోగాలలో ఆర్కే విద్యార్థుల ప్రతిభ ఎల్లప్పుడూ అత్యుత్తమంగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్కే కళాశాల కరస్పాండెంట్ %ఃడ% సీఈవో డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి , నవీన్, గోవర్ధన్ , గంగాధర్ ప్లేస్మెంట్స్ ఆఫీసర్ బాలుమహేంద్ర , వైస్ ప్రిన్సిపల్స్ ప్రభాకర్, రవి, శ్రీధర్, వివిధ కంపనీల హెచ్ ఆర్ లు, అధ్యాపకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ ఏఎస్పి శేషాద్రినీరెడ్డి పాల్గొన్నారు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి అద్వర్యలో నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు 2025లో భాగంగా నిర్వహిస్తున్న సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రవాణా శాఖ జిల్లా అధికారి లక్ష్మణ్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలసి పాల్గొన్నారు అనంతరం ప్రభుత్వ విప్ తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయం వరకు స్వయంగా ఆటో నడిపి కోరుట్ల బస్టాండ్ వద్ద మానవహారంలో పాల్గొని రోడ్డు భద్రత ప్రమాణం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆటో యజమానులు డ్రైవర్లు ప్రజా ప్రతినిధులు రవాణా శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించి కార్యక్రమం చేశారు.

# నేతాజీ దేశానికి చేసిన సేవలకు ప్రతి భారతీయుడు గర్వపడాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలకు ప్రతీ భారతీయుడు గర్వపడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు బిజెపి పట్టణ అధ్యక్షుడు డా.రాపెల్లి శ్రీధర్ బిజెపి నాయకులతో కలిసి ఆయన సుభాష్ నగర్ లోని సుభాష్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ చరిత్రలో జయంతి తప్ప వర్ధంతి లేని మహనీయుడు గొప్ప స్వాతంత్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాన్నారు దేశ భక్తి సంస్కృతి సేవ లాంటివి ప్రతి ఒక్కరిలో ఉండాలని మనం నేతాజీకి ఇచ్చే నిజమైన నివాళి ఇదేనంటూ ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రేగుల మల్లికార్జున్ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు సీనియర్ నాయకులు సంటి అంజిబాబు సంటి మహేష్ కృష్ణ స్వామి రేగుల రాజు నామాల శేఖర్ బిల్లా కృష్ణ బోనాల శివ యస్వంత్ నృత మహేష్ రంజిత్ రెడ్డి సిహెచ్ శివ తడుక రాజు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యవంశ ఆరెకటికలకు వ్యాపార సముదాయాల కేటాయింపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్లో సూర్యవంశ ఆరెకటికలకు వ్యాపార సముదాయాలను కేటాయించి వారికి 32 వ్యాపార సముదాయాల కేటాయింపు పత్రాలను అందజేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ.ఈ సందర్భంగా షబ్బీర్ అలీగ మాట్లాడుతూ,కామారెడ్డి పట్టణంలో గత 23 సంవత్సరాల క్రితం నేను మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన మటన్ షాపులు నేటి వరకు వారికి కేటాయించలేదు. 23 సంవత్సరాల తర్వాత మళ్లీ నా దృష్టికి ఈ సమస్య వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి 32 మందికి ఈరోజు దుకాణ కేటాయింపు పత్రాలు నా చేతులు మీదుగానే అందజేయడం చాలా ఆనందంగా ఉంది.అలాగే వారి ఆమోద యోగ్యమైన సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. జనవరి 26న రైతు భరోసా తో పాటు కొత్త రేషన్ కార్డులను పేదలకు అందిస్తున్నాం. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అందేలా చూడాలని అధికారుల ఆదేశించాం అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమల్లో గ్రామ సభ నిర్ణయాలే కీలకం అని చెప్పారు. గ్రామసభలో వచ్చిన అభ్యంతరాలను 10 రోజుల్లో అధికారులు నివృత్తి చేస్తానన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్న వేళ పాత రేషన్ కార్డులు తొలగిస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు రైతుభరోసా నిధుల విడుదల, అదే రోజున రైతు కూలీలకు అకౌంట్లోకి ఎకరాకు రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది.వ్యవసాయానికి యోగ్యమైన భూములకే, అది కూడా భూభారతిలో నమోదైన భూమికే రైతు భరోసా ఇస్తామని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఇందుప్రియ, కమిషనర్ స్పందన, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వార్డు సభలో పాల్గొన్న కామారెడ్డి మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 24,26,30వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రైతు భరోసా. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇల్లు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా ఆదికారులతో మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు దిమాగ ఉంటుంది అలాగే రేషన్ కార్డులో పేర్లు లేని వారు దిగులు పడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలోని వార్డు కౌన్సిలర్లు,ఇల్లందుల లతా వేణు, అనుమాండ్ల మానస సురేష్, నసీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ స్పందన,ఆర్.వో గోపాల్ రెడ్డి, స్పెషల్ స్పెషల్ ఆఫీసర్లు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి గోపాల్ రెడ్డి సంస్మరణ సభ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం సిద్దిపేట జిల్లా సలహాదారులు సీనియర్ జర్నలిస్టు కవి గాయకులు అమరజీవి చిట్టి గోపాల్ రెడ్డికి హుస్నాబాద్ ప్రాంతం సిద్దిపేట జిల్లా కళాకారుల పక్షాన సంస్మరణ సభ గురువారం ఉదయం చిట్టి గోపాల్ రెడ్డి స్వగృహము నందుగల వి.ఎల్ రెడ్డి పంక్షన్ హాల్ యందు ఏర్పాటు చేయడం జరిగింది సమావేశం కు అధ్యక్షులుగా నాదమునుల రామారావు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఇట్టి కార్యక్రమంలో వేముల తిరుపతిరెడ్డి చంద్రమౌళి తూర్పాటి మహేందర్ వేల్పుల కనకయ్య బసవ పత్రి లక్ష్మయ్య మావోలు జగదీశ్వర్ ఎర్రమరాజు దేవరాజు వార సుధాకర్ రావు బసవపత్రి రాజా నందం చిట్టి దేవేందర్ రెడ్డి సత్యం గోలి రవీందర్ తదితర కవులు కళాకారులు పాల్గొన్నారు.

# వృధా పాలవుతున్న ప్రజాధనం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



ప్రభుత్వాలు ఎన్ని కోట్లు వెచ్చించి నగరాల్లో పట్టణాల్లో పచ్చదనం పెంచాలని తెచ్చిన ముక్కలను మేస్తున్న మేకలు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నో లక్షలు వెచ్చించి రాజమండ్రి నుంచి తెచ్చిన మొక్కలను మేకల వల్ల వృధా అవుతున్నాయి. మేకల పెంపకం దారులు వదిలేయడం వల్ల ప్రజాధనం వృధా అవుతుంది. మూడేళ్ల క్రితం ఎన్నో లక్షలు వెచ్చించి రాజమండ్రి నుంచి తెచ్చి ఎల్లారెడ్డి పట్టణం శోభాయ మానంగా ఉండాలని సంకల్పంతో నాటిన మొక్కలు. ఇలా మేకల వల్ల వృధా అవుతున్న ప్రజాధనం అని ప్రజల వాపోతున్నారు.

# స్కూల్లో ఆకస్మిక తనిఖీ చేసిన కాంగ్రెస్ నాయకుడు: లక్ష్మణరావు ఠాకూర్



నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట గ్రామ ప్రైమరీ పాఠశాలలో ఆకస్మితంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు టాగూర్ తనిఖీ చేశారు. పిల్లలకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలని మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని మిడ్ డే మీల్స్ వాళ్ళకి చెప్పడం జరిగింది. పిల్లలతోపాటు భోజనాన్ని తిని రుచికరమైన వంటలు చేయాలని మిడ్ డే మీల్స్ వాళ్ళకి చెప్పడం జరిగింది. టీచర్లకుప్రధానోపాధ్యాయులకు పిల్లలకు మంచి బోధన కలిగించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మన్నే వెంకట్, మేదరి ప్రవీణ్ కుమార్ ,నర్సింలు పాల్గొనడం జరిగింది.

# డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ ఎస్సై సముద్రాల రాజు ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎనలైజర్తో తనిఖీలు చేశారు మద్యం సేవించి వాహనాలు నడిపినా ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోయినా అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు హెచ్చరించారు తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో విద్యుత్ అంతరాయం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ ప్రజలకు వినియోగదారులకు ముఖ్య గమనిక 24వ తేదీ శుక్రవారం రోజున శివరాత్రి ముందస్తు పనులలో భాగంగా చెట్ల కొమ్మల తొలగింపు మరియు విద్యుత్ మరమ్మతులు చేయడం జరుగుతుంది కావున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మార్కండేయ నగర్ సాయిబాబా గుడి సెస్ ఆఫీస్ రోడ్ సాయి నగర్ కోరుట్ల బస్టాండ్ కట్టుకాలువ మల్లారం రోడ్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయము ఏర్పడుతుంది కావున వినియోగదారులు గమనించగలరు అని సెస్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# షబ్బీర్ అలీనీ కలిసిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ను కామారెడ్డి పట్టణంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బోధన రుసుములను త్వరగా విడుదల చేయాలని కోరారు. దీనిపై షబ్బీర్ అలీ స్పందిస్తూ వీలైనంత త్వరలో పెండింగ్లో ఉన్న బోధన రుసుములను చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలల యాజమాన్య బృందం సభ్యులు కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే సి రెడ్డి గురవేందర్ రెడ్డి, బాలాజీ రావు, సత్యనారాయణ, విజయ్ గౌడ్, దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం



కూకట్ పల్లి జనవరి 23 నీలగిరి వార్త

నడికుడ మండలం నార్లాపూర్‌హాగ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు. ప్రజా పాలనలో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు పథకం, న్యూ రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల లిస్ట్ చదివి వినిపించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, %బాజుూ% రామకృష్ణ,ఎంఆర్‌ఓ నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ శ్రీ రామ్, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గ్రామంలో భూమిలేని వారందరికీ అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్,వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్‌ల నూతన కార్యవర్గంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 23:



మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఫోటో, వీడియో గ్రాఫర్ ల నూతన కార్యవర్గంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులుగా ఉత్తుత్తి హామీలు ఇవ్వం.ఆచరణ అమలు చేస్తాం మాటలు కాదు.చేతలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ జిల్లా నూతన ఫోటో,వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుల కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరయ్యా రు.గురువారం రోజున మెదక్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార%శీ% మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్ లో నిర్వహిం చారు.ఫోటో కెమెరాను సృష్టించిన డాగురే చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యస్ కే హుస్సేన్, జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్,ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్,కోశాధికారి కూచన శ్రీధర్,వారి కార్యవర్గ సభ్యులచే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ చేత ప్రమాణ స్వీకారం నిర్వహించా రు.గత ప్రభుత్వ పాలనలో మాటలే తప్ప చేతలు లేవని మేము పనిచేసి చూపిస్తామని ఫోటోగ్రాఫర్ల సంఘానికి స్థలాన్ని కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రాష్ట్ర తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం అధ్యక్షుడు యస్ కె హుస్సేన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో కెమెరా పై అవగాహన కల్పించారు. రాష్ట్రం ఏర్పాటు చేసిన కుటుంబ భరోసా సంఘంలో ప్రతి ఒక్క సభ్యులు చేరలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు కేదార్ రెడ్డి, రాష్ట్ర సలహాదా రుడు బూశెట్టి శ్రీధర్.రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు.మెదక్ జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరిపల్లి సురేష్, నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్. ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్.కోశాధికారి కూచన శ్రీధర్ వివిధ మండలాల అధ్యక్షులు.మెదక్ జిల్లాలోని మండలాల అధ్యక్ష కార్యదర్శు లు,కోశాధికారులు,ఫోటో, వీడియో గ్రాఫర్ల సభ్యులు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు రామకృష్ణ, సలహాదారులు మంద రామకృష్ణ,పూల సాయిరాం, ప్రధాన సలహాదారులు బిసికె బసవరాజ్,జిల్లా కార్యవర్గ ఏకైక సభ్యురాలు పడిగే స్వరూప.జి యం.మెమోరి యల్ ట్రస్ట్ అధ్యక్షులు నరేష్,సమన్వయకర్త మన్నె శ్రీనివాస్,జిల్లా కోఆర్డినేటర్ గా గిరి,సీనియర్ ఫోటో గ్రాఫర్ చింతల్ రవీందర్,సురేందర్, వంశీ,అఖిల శ్రీనివాస్, శ్రీకాంత్,ఫోటో గ్రాఫర్ విగ్నేష్ జిల్లాలోని ఫోటో,వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## రక్తవీర్ సమ్మాన్ ప్రశంస పురస్కారం పొందిన డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహారాణా రక్తదాన్ సమూహ భారత్ నిర్వాహకులు శైలు మండోలి 75 సార్లు రక్తదానం చేయడమే కాకుండా 17 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్న ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు రక్తవీర్ సమ్మాన్ ప్రశంస పురస్కారాన్ని అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహం ఏర్పాటు చేయడం జరిగిందని,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదాన శిబిరాలను నిర్వహించి అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు కాను ఇటీవలే ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో కూడా నమోదు చేసుకున్న మొట్టమొదటి సంస్థగా దేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహం నిలిచిందని ఈ అవార్డును అందజేసిన నిర్వాహకులు శైలు మండోలికి కృతజ్ఞతలు తెలియజేశారు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణం సుభాష్ రోడ్డులో గల సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

## మద్యపాన నిషేధాన్ని సందర్శించిన దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పులుమద్ది సర్పంచ్ మాధవ రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా గ్రామంలో మద్యం అమ్మవద్దని నిర్ణయించడం జరిగింది అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గత పది సంవత్సరాలుగా గ్రామంలో పెద్దలు తీసుకున్నటువంటి నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఒకవేళ ఎవరైనా దీనికి విరుద్ధంగా మద్యం అమ్మినచో వారికి జరిమానా రూపంలో శిక్ష విధించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని చుట్టు పక్కన ఉన్న గ్రామాలు కూడా మద్యపాన నిషేధం కోసం ప్రయత్నాలు జరపాలని ఆయన తెలిపారు. తదుపరి దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది అని తెలిపారు. మద్యానికి ఎక్కువ శాతం యువత బానిసై అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించాలి, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. పులిమద్ది గ్రామంలోని ప్రస్తుత సర్పంచ్,మాజీ సర్పంచ్ యువత కలిసికట్టుగా రాజకీయాలను పక్కకు పెట్టి ఏకాభిప్రాయాన్ని సాధించడం గొప్ప విశేషం.



దీనివలన బెల్ట్ షాపులు కట్టడి చేయడం ఇక్కడ సాధ్యమైంది. ఇక్కడ 90% మంది అనారోగ్యం నుండి కాపాడబడి ఆసుపత్రికి పోవడం తగ్గింది, కుటుంబం మధ్య గొడవలు తగ్గాయి, పోలీస్ స్టేషన్ కి వెళ్లడం కూడా తగ్గిపోయింది. గ్రామం ప్రశాంతంగా ఉంటూ అభివృద్ధి బాటలో నడుస్తుంది. ఈ కార్యక్రమం తర్వాత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన పెద్దలకి సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, యాదగిరి, శివ రాజు, గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బోయిని శివయ్య, బందెల్లి, నరసింహారెడ్డి, బోయిన శ్రీనివాస్ రెడ్డి, ఎజాస్,శ్యామ్, శ్రీకాంత్‌రెడ్డి,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 30 లక్షల నిధులతో ధన్నారంలో సిసి రోడ్లు ప్రారంభం

### శాసనసభాపతి ఆదేశాల మేరకు ప్రతివాడును అభివృద్ధి పథంలో నడిపిస్తాం కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్ధ సుధాకర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డ్ నెంబర్ 2 దాన్నారం గ్రామంలో ఉన్నటువంటి గడ్డ మైసమ్మ తల్లి దేవాలయానికి ధన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రజల విజ్ఞప్తి మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్. వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ తన సొంత ప్రభుత్వ నిధుల నుండి 30 లక్షల రూపాయలను సీసీ రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరిగింది దానికి సంబంధించిన



సీసీ రోడ్డు ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి సి సి రోడ్డు పనులను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ.సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, జగ్గారి వెంకట్ రెడ్డి, చేపల శ్రీనివాస్ ముదిరాజ్, జంగయ్య ,వెంకట్రాంరెడ్డి, రామచందర్, డి .ఆనంద్, వెంకట్ రామ్ రెడ్డి, అమర్, శ్రీకాంత్, రాజు, జగన్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో నీరుకుళ్ళ ప్రజల తిరుగుబాటు..

### పేదలకు న్యాయం చేస్తామన్న రేవంత్ రెడ్డి.. అన్యాయం చేస్తున్న స్థానిక లీడర్లు...

కూకట్ పల్లి జనవరి 23 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో జరిగిన గ్రామసభలో నీరుకుళ్ళ పేద ప్రజలు తిరుగుబాటు జెండా ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీని తరతరాలుగా నమ్ముకున్నందుకు మాకు తగిన శాస్తి జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలలో భాగంగా గ్రామ వార్డు సభలు నిర్వహించి అందులో నిరుపేద అర్హులను గమనించి వారికి తగిన న్యాయం చేయాలని సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించిన విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమే కానీ తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కోసం కాంగ్రెస్ పార్టీ సేవే లక్ష్యంగా పనిచేసిన కార్యకర్తలకు నిరుపేదలకు ఫలితం శూన్యంగా కనిపించింది. ఈరోజు గ్రామ సభలో వారికి అన్యాయం జరిగిందని తెలుసుకున్న నిరుపేదలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు కార్యదర్శి ఏఈఓ ఎంపీడీవో స్థానిక సీఐ ఎంత సర్ది చెప్పినా గ్రామంలో ఉన్న నిరుపేదలు ససేమీరా వినలేదు కదా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. దీనితో గ్రామసభ ముగించినట్లు ఆత్మకూర్ సిఐ స్వయంగా ప్రకటించడం పట్ల



అధికారుల ప్రమేయం లేకుండా గ్రామసభ అర్ధాంతరంగా ముగిసింది. గ్రామసభ స్టార్ట్ అయిన మొదటి నుండి ప్రభుత్వ అధికారుల కాకుండా ఆత్మకూరు సిఐ తన పర్యవేక్షణలో జరుగుతున్నటు వంటి గ్రామసభను తానే స్వయంగా మొదలుపెట్టి తానే స్వయంగా ముగించడం సోషనీయం అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు జరిగిన అన్యాయంపై వారు అధికారులతో తమకు జరిగిన అన్యాయంపై అడుగుతున్న ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వకుండా స్థానిక సీఐ వారిని ఆవేశంతో ఊగిపోతూ వారిని హెచ్చరిస్తూ ప్రశ్నలు అడగకుండా కూర్చోబెట్టడం పట్ల స్థానిక పేద ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రత విషయంలో పర్యవేక్షించి జాగ్రత్తలు తీసుకోవాల్సిన స్థానిక సీఐ గ్రామ సభను నిర్వహించడం అధికార పార్టీకి తొ త్తుగా వ్యవహరించినట్లుస్థానికప్రజలు గుసగుసలా డడం కనిపించింది.

## రవీందర్ యాదవ్‌కి ఘన సన్మానం చేసిన భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మలక్ పేటలో ఆల్ ఇండియా అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యాదవ సంఘాలను బలోపేతం చేసి సర్పంచులు ఎంపీటీసీలు జిహెచ్ఎంసి కార్పొరేటర్ కౌన్సిలర్లు వార్డ్ మెంబర్లు మరియు ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లలో అత్యధికంగా యాదవులు మరియు బీసీలు గెలుపు కృషి చేయాలని అన్నారు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం మనది అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరిని చైతన్యం చేస్తూ వేకతాటిపై నడిపించాలని అని అన్నారు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమన్న యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం చింతల రవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలు రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమ సంఘాలన్నింటిని కలుపుకొని మన గొల్ల



కురుమ సోదరులు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలక చైర్మన్లు అడవిలో గొర్రెలు మేకలు మేపుకొనుటకు హక్కుని కల్పించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న వెంకట్ ఇజ్జగిరి మధుకర్ రాజేష్ యాదవ్ సంఘం బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొని చింతల రవీందర్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బుద్ధ రాంబాబుకి వీడ్కోలు పలికిన స్నేహితులు బంధువులు



కూకట్ పల్లి జనవరి 23 నీలగిరి వార్త

నీరుకుళ్ళ యువ రైతు బుద్ధ రాంబాబు ఎడ్ల బండి పై నుండి కింద పడి మృతి చెందిన విషయం తెలిసిందే. అతని అంతిమ యాత్రకి స్నేహితులు బంధువులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అంతిమ యాత్రలో బుద్ధ రాంబాబు పిల్లలు భార్యను చూసి చలించి పోయారు. మంచి మనస్సు నిండా మానవత్వం ఉన్న రాంబాబు మృతితో నీరుకుళ్ళ ప్రజలు స్నేహితులు బంధువులు కన్నీటి పర్యాంతమ య్యారు.రాంబాబు అమరహే అనే నినాదాలతో హెూరెత్తించారు.

## ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### పేర్లు లేని లబ్ధిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు

### ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్ధిదారులకు అన్ని వసతులను ఏర్పాటు చేయాలి

### జిల్లా అధికారులను ఆదేశించిన మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 23:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపరిపాలన కార్యక్రమానికి తిరిగి గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిర్వహించిన ప్రజాపరిపాలన లో నమోదు చేసుకున్న లబ్దిదారుల పేర్లు లీస్టులో రాకపోతే ఎవరు కూడా ఆందోళన చెందవద్దని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ లబ్దిదారులకు తెలియజేశారు.గురువారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడడమే కాకుండా వారి వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరం కొనసాగుతుందని, రేషన్ కార్డు దాని కోసం ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. లబ్దిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండకుండా అధికారులు చొరవ చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతే కాకుండా ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్దిదారులకు అన్ని విధాలుగా వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు.అనంతరం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఏవిధంగా రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారన్న విషయాన్ని పరిశీలించారు.

## 30 కోట్లతో దేవరకొండ పట్టణ రోడ్లకు శంకుస్థాపన



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం లోని ప్రధాన రోడ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టడానికి దేవరకొండ పట్టణంలో 30కోట్ల రూపాయలతో 20 వార్డులో సీసీ రోడ్డు పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ 20వ వార్డు కౌన్సిలర్ కొంఢ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని వార్డుల ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమిషనర్ వై. సుదర్శన్,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,వైస్ చైర్మన్ రహాత్ అలీ, మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ కౌన్సిలర్లు కొంఢ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్,హన్మంతు వెంకటేష్ గౌడ్, వడ్త్య దేవేందర్ నాయక్, భూదేవి సైదులు, రైయిస్, జయప్రకాశ్ నారాయణ,ప్రదీప్, శ్రీను,ఇల్లియస్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు శిరందాస్ కృష్ణయ్య,పాప నాయక్,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క సంజీవ కుమార్ యాదవ్,మున్సిపల్ ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

### అవగాహన సదస్సు నిర్వహించిన దేవరకొండ సూపర్వైజర్ విజయలక్ష్మి

దేవరకొండ నీలగిరి వార్త

బాల్యవివాహాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాటి వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మండలంలోని కట్ట కొమ్ముతాండ, జాల్తాండాలలో బాల్య వివాహాల పై అవగాహన సదస్సును గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ పాల్గొనగా సూపర్వైజర్ విజయలక్ష్మి



మాట్లాడుతూ 8 9 తరగతి చదువుతున్న బాలికలకు బ్యాడ్ టచ్

గుడ్ టచ్ తోపాటు పలు విషయాలపై అవగాహన కల్పించారు. అమ్మాయిలకు18 అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని తెలిపారు. బాల్య వివాహాలకు ప్రోత్సహించవద్దని పేర్కొన్నారు . అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ నిర్వహిస్తారని మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని ఆమె తెలిపారు పౌష్టికాహారంతో పాటు తల్లులకు గర్భిణీలకు కిశోర బాలికలకు అంగన్వాడి సెంటర్లో ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు.

## గ్రామ సభలో పాల్గొని ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఊట్కూరి వేమన్ రెడ్డి



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
కొండమల్లేపల్లి గ్రామ ప్రజలు గ్రామ సభలో పాల్గొని ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీ కొండమల్లేపల్లి నందు శుక్రవారం రోజున ఉదయం 11:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
ఈ గ్రామసభలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు గురించి దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త రేషన్ కార్డు లిస్ట్ లో పేరు రానివారు ఈ గ్రామ సభనందు కొత్త రేషన్ కార్డు సంబంధించిన అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుంది. గ్రామప్రజలందరూ పాల్గొనీ దరఖాస్తులు ఇవ్వగలరు. అలాగే రేషన్ కార్డులలో పిల్లల పేర్లు నమోదుకు అప్లికేషన్ పెట్టుకోగలరు. నూతన రేషన్ కార్డులు కావలసిన వాళ్లు అప్లికేషన్ పెట్టుకోగలరు. కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ విధిగా గ్రామసభలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## పాఠశాలకు బ్లూటూత్ స్పీకర్ బహుకరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ప్రభుత్వ పాఠశాలకు స్పీకర్ బహుకరణ కార్యక్రమం గురువారం శంభునిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగశాయిపేట వాస్తవ్యులు పెంచాల మాధవ్ ,రిటైర్డ్ ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఉద్యోగి తరఫున వారి కుమారుడు పెంచాల సురేందర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శంభునిపేటకు బ్లూటూత్ స్పీకర్ ను చేయనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 23:
టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గంతెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు. వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు. వారు త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న , సహా ధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, యాకూబ్ పాషా , జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్ ముఖిత్ , మన్మదరావు, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగమూర్తి, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య , రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి

### ముదిగొండ ప్రజాపాలన గ్రామసభలో స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు శ్రీ తాత మధుసూదన్

ఖమ్మం నీల గిరి వార్త బ్యూరో ముదిగొండ జనవరి 23



ప్రజా పాలనలో ప్రభుత్వం ఇంటింటా నిర్వహించిన సర్వేలో నిజమైన లబ్ధిదారులను గుర్తించిన వారికి తక్షణమే పథకాలు అందజేయాలని ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ప్రజాపాలనలో నాలుగు ఎజెండాలు పెట్టి నడిపిస్తున్నారని కనీసం వీటినైనా సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏదో పని కారణంగా సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా ఇంటి దగ్గర లేని వారిని గుర్తించి వారు దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులను ఆయన సూచించారు ఇచ్చిన పథకాలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి మరియు మంత్రులు దృష్టికి తీసుకెళ్తానని అవసరమైతే అవి సాధించేంత వరకు శాసనమండలిలో ప్రజల తరఫున తమ వాణీని వినిపిస్తానని ఆయన అన్నారు గ్రామసభలో ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్సీ గారికి మొరపెట్టుకున్నారు కొన్ని దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన తాసిల్దార్ ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లారు ముదిగొండ లో భారీగా హాజరైన జనం వివిధ సమస్యలపై గ్రామ సభలో హోరెత్తించారు తాత మధుసూదన్ వెంట మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకటి సీనియర్ నాయకులు బంకా మల్లయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె కాజా ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం శంకర్ నాగార్జున కొమ్మూరి రమేష్ పొనుకుల కోటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఖేల్ మేల్

### హాజరైన దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి క్రీడా ద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి ఖేల్ మేల్ లో పాల్గొన్న ఆర్డీవో క్యారం చెస్ పోటీల్లో పాల్గొని విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇచ్చిన ఆర్డీవో



దేవరకొండ నీలగిరి వార్త
దేశ భవిష్యత్తు తరగతి గదినుండే మొదలు కావాలని నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 26 జనవరి నీ పురస్కరించుకొని ఖేల్ మేల్ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి ముఖ్యఅతిథిగా ఆహ్వానించగా విచ్చేసిన ఆర్డీవోను అధ్యాపక బృందం విద్యార్థులు ఆర్డీఓ కు ఘనంగా స్వాగతం పలకగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో దాగివున్న విజ్ఞానాన్ని వైజ్ఞానాన్ని క్రీడలను వెలికి తీయాలని ఆయన తెలిపారు. క్రీడలు నేడు ఎంతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులకు సూచించారు. విద్య ద్వారానే భవిష్యత్తు దారులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు...!

### జాబితాలో ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదు- అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి- వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం- పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యతప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక పోతుందిఇలాగే చేస్తే బీఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవ్ తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 23
తిరుమలాయపాలెం : గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని... ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, జల్లెపల్లి, హైదరసాయిపేట, పడమటి తండా, జోగులపాడు, చంద్రు తండా, మహ్మదపురం తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ తెల్ల కాగితం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోనే కాదు.... రాష్ట్రం అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు. ఇలాగే చేస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శీను, మంగీలాల్, కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోట్ల కిరణ్, జడల నగేష్ గౌడ్, అంబేద్కర్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, ఉన్నం రాజశేఖర్, చీమ్లా తదితరులు ఉన్నారు.

## వార్డుసభల ద్వారా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు

### 42 వడివిజన్ వార్డుసభలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వార్డుసభల ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యమని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం రోజున 42వ డివిజన్ రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్ అధ్యక్షతన ప్రజాపాలన వార్డుసభ జరిగినది. ఈ వార్డుసభలో కార్పొరేటర్ మరియు అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించినారు.ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు లేక ఉన్న రేషన్ కార్డులో అదనపు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు లేకపోవడం వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను రేషన్ కార్డులు ఉన్న వారిలో అదనపు కుటుంబ సభ్యుల నమోదులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేస్తున్నదని అన్నారు. దీనివలన ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ వార్డు సభ లలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల కొరకు నూతనంగా దరఖాస్తులను అందించాలని గుండు చందన పూర్ణచందర్ డివిజన్ ప్రజలను కోరారు. ఈ వార్డు సభ ద్వారా 42 వడివిజన్లో ఇప్పటివరకు 90 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా 193 రేషన్ కార్డుల దరఖాస్తులు ఎంక్వయిరీ చేయనున్నారని అదనంగా గురువారం కూడా వచ్చే దరఖాస్తులతో పాటు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన వారందరికీ కూడా రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. ఈరోజు దరఖాస్తు ఇవ్వగా మిగిలిన వారు ఎవరైనా ఉంటే కాశిబుగ్గలోని జి డబ్ల్యూ ఎం సి సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయవచ్చని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు.ఈ ప్రజాపాలన వార్డుసభ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఆఫీసర్ అనిల్ కుమార్, వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఖిల్లా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, డివిజన్ ఆఫీసర్ ఆరోగ్యం, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, నాయకులు ఎలుగు సాంబేశం, దామెరకొండ కరుణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, జింక రమేష్, విలాసాగరం శ్రీను, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, కంచ మల్లయ్య, కంచన్ నరేష్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, అవునూరి కుమార్, ఆవునూరి రవి, జింక కుమార్, మహిళలు మునుకుంట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, భకి కల్పన లతోపాటు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మెప్మా సి ఓ ప్రవీణ్, శానిటరీ జవాన్లు అశోక్, రాజయ్య, ఆర్పీలు మాడిశెట్టి కవిత, బజ్జూరి సురేఖ, ఎలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, కైరకొండ మహేశ్వరి లతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్

ఖమ్మంనీలగిరి బ్యూరో జనవరి 23



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలో భక్త రామదాసు కళాక్షేత్రం నందు గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆరోగ్యానికి పథకాలు ప్రజలకు అందుతున్నాయని రేషన్ కార్డ్ లేని వారికి రేషన్ కార్డులు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, డివిజన్లో 80% మంది ప్రజలకు సంక్షేమ పథకాల మంజూరు జాబితాలో పేర్లు రావడం జరిగింది ఇంకా ఎవరైనా నిరుపేదలు అయ్యుండి జాబితాలో పేరు రాకుండా ఉన్నవారు ఎవరైనా ఉంటే పేరు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. గ్రామ సభలో గుండెపుడి జగదీష్ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం కచ్చితంగా అర్హులైన నిరుపేదలకు అందేలా చూస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు ఖమ్మం శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు 44వ డివిజన్ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అధికారులు, మాజీ కౌన్సిలర్ పువ్వాడ పార్థసారథి సిపిఎం సిపిఐ నాయకులు మైనార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షం



నీలగిరి వార్త: జనవరి 23 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శెట్టిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పెదమం వెంకన్న(చంటి ) వనం లక్ష్మీ నరసయ్య బొంత పుల్లయ్య లతో పాటు తెలిపారు, సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు, అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు లబ్ధిదారుల పేర్లు లిస్టులో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులోఉంటారని తెలిపారు.

## గోగువారిగూడెం సెంటర్ 2 అంగన్వాడి కేంద్రంలో యూనిఫామ్స్ పంపిణీ



నీలగిరి వార్త :నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫామ్స్ సర్కారు అందించింది అందులో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గోగువారిగూడెం గ్రామం అంగన్వాడి సెంటర్ 2 పరిధిలో ప్రీ ప్రైమరీ చదువుతున్న చిన్నారులకు రెండు జతల యూనిఫార్మ్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ కోటియానాయక్, టీచర్ జనార్దన్ చారి,కవిత, గ్రామ పంచాయతీ సెక్రెటరీజగదీష్, అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి సమక్షంలో అందజేశారు.

## సాయి బాబా గుడిలో అన్నదానంను ప్రారంభించిన చైర్మన్ ఊటుకూరి శ్రీనివాసరావు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి 23.
నగరంలోని మామిళ్ళగూడెం సాయిబాబా దేవాలయంలో ప్రతినెలా చివరి గురువారం అన్నదానం కార్యక్రమం లో భాగంగా సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ను సాయిబాబా గుడి చైర్మన్, ప్రముఖ న్యాయవాది ఊటుకూరి శ్రీనివాసరావు భక్తులకు అన్నం వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు వేలమంది భక్తులకు మరియు పెద్దతండా లోని సాయి బాబా ఆశ్రమం లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు, సాయి బాబా భక్తులు సత్యం సింగ్, వనం రవి కుమార్, జక్కుల వెంకటరమణ, కొప్పెర సునీత, బిల్డర్ అక్కునపల్లి రామకృష్ణ, ఎల్.ఐ.సి రవి, పాలవెల్లి సునీల్. అనూప్, పవన్, జూపెల్లి రవి, కృష్ణ, రవి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు బాధితులకు ఎల్ఓసి అందించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 23 :
వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఇద్దరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్ఓసి లను గురువారం అందజేశారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన పీ. భద్రయ్య కి రూ. మూడు లక్షల, కూసుమంచి మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కే. ఉప్పమ్మకు రూ. రెండున్నర లక్షల ఎల్ఓసిని ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అందించారు.

### అసమాన సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు జయంతి తప్ప వర్ధంతి లేని నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచల పట్టణంలోని ఈరోజు నేతాజీ జయంతిని పురస్కరించుకొని భద్రాచలం తాతగుడి సెంటర్ లోని నేతాజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం సభ్యులు



# 22వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధి 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఏ)ఫండ్ రూ.2 కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్లు డ్రైన్ పనులకు, ఇదే ప్రాంతం లో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ, సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వ రాజు కుమారస్వామితో పాటు ఈఈ శ్రీనివాస్, స్థానిక డివిజన్‌వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ నెహ్రూ యువ కేంద్రంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



హనుమకొండ నీలగిరి వార్త.

నెహ్రూ యువ కేంద్రం హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ లోని వడ్డేపల్లి పింగళి మహిళా కళాశాల (అటానమస్) లోని ఆడిటోరియం లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గురువారం సుభాష్ చంద్రబోసు జయంతి సందర్భం గా ఆ మహనీయుని చిత్రపటం తో పాటు స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, డి.టి.సి. పుప్పాల శ్రీనివాస్, పింగిలి కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ సుహాసిని, డా. రామకృష్ణా రెడ్డి, నాయకురాలు బంక సరళా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల భద్రతపై అధికారులు దృష్టి పెట్టాలి.

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వినియోగదారుల సొమ్ము కాపాడేందుకు బ్యాంక్ అధికారులు బ్యాంకు భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వినియోగదారుల సొమ్మును భద్రపరుస్తున్న సంబంధిత బ్యాంక్ అధికారులు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రై సిటి పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు, ప్రైవేయిట్ బ్యాంకుల చెందిన బ్యాంకర్ల గురవారం పోలీస్ కమషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సోమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన కొన్ని సంఘటనను ఉదారణగా ప్రస్తావిస్తూ బ్యాంకర్ల తప్పిదాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు పలుసూచనలు చేస్తూ బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటియంల భద్రత కోసం సెక్యూరీటీ గార్డులను ఏర్పాటు చేయడంతో పాటు వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనీఖీ చేయాల్సి వుంటుందని. ముఖ్యంగా సిసి కెమెరాల పనీతీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, వీల్కైనంత వరకు బ్యాంక్ లోపల, బయట వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని. ముఖ్యంగా చోరీ యత్నించే అవకశాలు వున్న ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని. అలాగే సిసి కెమెరాల దృష్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్రత్యామ్నయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలని. బ్యాంక్ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వెలుగు కోసం లైట్లను ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం నూతన టెక్నాలజీ సంబంధించి అలారములను ఏర్పాటు చేసుకోవడం పాటు, అధిక భద్రత వున్న అల్మారాలను ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. బ్యాంక్ ప్రధాణ కార్యాలయము నిబంధనలను అనుసరించి సాయుధ సిబ్బందితో తగిన భద్రతతో ఏటియంల్లో డబ్బును లోడ్ చేసేందుకు డబ్బు ను తరలించే సమయంలో బ్యాంకర్ల నిబంధనలను తప్పక పాటించాల్సి వుంటుందని. బ్యాంక్‌లో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు సూచించారు.

ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపిలు జితేందర్,తిరుమల్,దేవేందర్ రెడ్డి,విజయ్‌కుమార్ పాల్గోన్నారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు స్థల పరిశీలన



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెంలి జిల్లా కేంద్రం రామవరం, గరిబ్ పేట ప్రాంతంలో స్థల పరిశీలన చేస్తున్న ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులు.. ఖమ్మం. ఎంపీ రామ సహాయం రఘు రామి రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మీ పురం కూరగాయల మార్కెట్లో సంతకాల సేకరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

లక్ష సంతకాల సేకరణలో భాగంగా నేడు లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా కార్మిక పత్రిక ప్రకటన.వరంగల్ లోని అజం జాహీ కార్మిక భవన పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం రోజున చేపట్టిన లక్ష సంతకాల సేకరణలో భాగంగా నేడు లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు లివరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా కార్మిక భవనం ఉన్నప్పుడు వివిధ అంశాల మీద ఎన్నో రకాలుగా ఆ యొక్క కార్మిక భవనం కార్మికులకు అందరికీ ఒక నీడలా నిలిచింది, స్థానిక మంత్రి భర్త కొండ మురళి మరియు బడా వ్యాపారవేత్త కలిసి ఆ భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన విషయం వరంగల్ ప్రజానీకానికి అందరికీ తెలిసిన విషయమే, అప్పుడు మా భారతీయ జనతా పార్టీతో సహా అఖిలపక్ష నేతలతో కలిసి ఆ పనులను నిలిపివేసి అది కార్మికులకు చెందే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించాం, అప్పుడు కొండా మురళి కి ఉన్న తెలివితో అది కమర్షియల్ కాంప్లెక్స్ అనే నేను రాలేదు ఏదో ఓ సిటీలో జరుగుతున్న భూమి పూజకు వచ్చానని మాయ మాటలు చెప్పి నేనెప్పుడూ కార్మికులకు అండగా ఉండి నా సొంత డబ్బులతో మళ్లీ ఆ యొక్క కార్మిక భవనాన్ని నిర్మానిస్తానని హామీ ఇచ్చి ఇప్పటికే నెల దగ్గరికి వచ్చిన ఏ ఒక్క పని జరగకపోగా కోర్టు నుంచి స్టే తెచ్చుకునే విధంగా బడా వ్యాపారవేత్తకు సలహాలు సూచనలు ఇస్తున్నారు. కొండా మురళి మీరు చేసే ప్రతి



కార్యక్రమాన్ని వరంగల్ ప్రజానీకం చూస్తున్నది. ఆ యొక్క కార్మిక భవన స్థలం జోలికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీకి వరంగల్ ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలిసిందే అదే గతి మీకు వస్తుంది తస్మాత్ జాగ్రత్త. మేము మా అఖిలపక్ష నేతలు, కార్మికులకు చెందే వరకు ఎంతటి యుద్ధాన్ని అయినా ఎదురించి నిలబడి కార్మిక కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకట రమణ, రత్నం సతీష్ షా బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, గడల కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, కార్మిక భవన పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, కాశీబుగ్గ %జీూజ% కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, గుత్తికొండ రవి మరియు బిజెపి ముఖ్య నాయకులు కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు. భవనం ఉన్నప్పుడు వివిధ అంశాల మీద ఎన్నో రకాలుగా ఆ యొక్క కార్మిక భవనం కార్మికులకు అందరికీ ఒక నీడలా నిలిచింది, స్థానిక మంత్రి భర్త కొండ మురళి మరియు బడా వ్యాపారవేత్త కలిసి ఆ భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన విషయం వరంగల్ ప్రజానీకానికి అందరికీ తెలిసిన విషయమే, అప్పుడు మా భారతీయ జనతా పార్టీతో సహా అఖిలపక్ష నేతలతో కలిసి ఆ పనులను నిలిపివేసి అది కార్మికులకు చెందే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించాం, అప్పుడు కొండా మురళి కి ఉన్న తెలివితో అది కమర్షియల్ కాంప్లెక్స్ అనే నేను రాలేదు ఏదో ఓ సిటీలో జరుగుతున్న భూమి పూజకు వచ్చానని మాయ మాటలు చెప్పి నేనెప్పుడూ కార్మికులకు అండగా ఉండి నా సొంత డబ్బులతో మళ్లీ ఆ యొక్క కార్మిక భవనాన్ని నిర్మానిస్తానని హామీ ఇచ్చి ఇప్పటికే నెల దగ్గరికి వచ్చిన ఏ ఒక్క పని జరగకపోగా కోర్టు నుంచి స్టే తెచ్చుకునే విధంగా బడా వ్యాపారవేత్తకు సలహాలు సూచనలు ఇస్తున్నారు.

కొండా మురళి గారు మీరు చేసే ప్రతి కార్యక్రమాన్ని వరంగల్ ప్రజానీకం చూస్తున్నది. ఆ యొక్క కార్మిక భవన స్థలం జోలికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీకి వరంగల్ ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలిసిందే అదే గతి మీకు వస్తుంది తస్మాత్ జాగ్రత్త. మేము మా అఖిలపక్ష నేతలు, కార్మికులకు చెందే వరకు ఎంతటి యుద్ధాన్ని అయినా ఎదురించి నిలబడి కార్మిక కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, గడల కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, కార్మిక భవన పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, కాశీబుగ్గ %జీూజ% కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, గుత్తికొండ రవి మరియు బిజెపి ముఖ్య నాయకులు కార్మికులుకార్మికకుటుంబసభ్యులుస్థానికులు పాల్గొన్నారు.

# మురుగునీటి మధ్య తెలంగాణ కాలనీ

**దోమలు దుర్వాసనతో గృహవాసులు రోగాల పాలు.**

**డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలంటూ కాలనీవాసుల డిమాండ్.**

**మంత్రి ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న అధికారులు.**

**దిక్కుతోచని స్థితిలో కాలనీవాసులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగసాయిపేట తెలంగాణ కాలనీవాసులు మురుగునీటి మధ్య అష్ట కష్టాలు పడుతున్నారు.కాలనీ ఏర్పడి ఏళ్ల తరబడి జరిగిన ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇండ్ల మధ్యనే నీరు చేరి దుర్వాసన దోమలతో గృహవాసులు రోగాల పాలవుతున్నారు.తమ సమస్య పరిష్కరించాలని నగర మేయర్ కమిషనర్ కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు అందరికీ వందలసార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం.అంతేకాకుండా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేసి వరంగల్ కు వచ్చిన మొదటిసారి తెలంగాణ కాలనీ సందర్శించారు.అక్కడ ఉన్న పరిస్థితిని



క్షుణ్ణంగా గమనించి కాలనీలో మురుగునీరు నిల్వకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అయినా కూడా నేటి వరకు పరిస్థితి అదే పద్ధతిలో ఉంది.అసలు కాలనీలో వాడే నీరు బయటికి వెళ్లలేని పరిస్థితి ఉండడంతో వర్షాకాలమే కాదు ఎండా కాలం చలికాలం కూడా ఇండ్ల మధ్య నీరు ఉండడం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.కొందరి ఇండ్లు అమ్మకానికి పెట్టి ఆ ఇండ్లు ఖాళీ చేసి వెళ్లిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించి తాము కాలనీలో సుఖంగా సంతోషంగా ఉండేలా చూడాలని కాలనీ ప్రెసిడెంట్ పెద్ది ఎల్లయ్య ,ఏడు దొడ్ల నరేందర్ రెడ్డి, సుంకరి రఘునందన్, గంగిశెట్టి శ్రీనాథ్, పిల్ల రవి ప్రసాద్, పెద్ది సాంబయ్య, ఎన్నుబోతుల రవీందర్, మాడిపెద్ది సుధాకర్, బూరుగుపల్లి వేణు, పాషా, సంపత్, నరసయ్య, యుగేందర్, కిరణ్, కాలనీవాసులు వేడుకుంటున్నారు.

# నీ ప్రాణాన్ని పణంగా పెట్టకు

**ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టకు**

**సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్**

**రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం %=ూూ%**

**కార్యాలయం భద్రాచలం**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త గురువారం:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా, రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆవరణలో వాహనదారులు, డ్రైవర్లు, లెర్నింగ్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన దరఖాస్తుదారుల కోసం సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, “రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. డ్రైవింగ్ సమయంలో ఓపిక లేకపోవడం లేదా చిన్నపాటి పొరపాటు.. తమ మరియు ఇతరుల ప్రాణాలకు గణనీయమైన ముప్పుగా మారుతుందని” ఆవేదనతో తెలిపారు. అందరూ భద్రతా నియమాలు పాటించి, కుటుంబ సభ్యులకు ఆనందం పంచాలని, విషాదాన్ని నింపకూడదని కోరుతూ వివేకంగా డ్రైవింగ్ చేయాలని ముఖ్యంగా యువతకు సూచించారు.

డ్రైవర్ల బాధ్యతను గుర్తు చేస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించడంలో తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన సూత్రాలు సులభమైన పద్ధతిలో వివరించారు . “నీ ప్రాణాన్ని పణంగా పెట్టకు, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టకు” అనే సందేశంతో, రోడ్డు భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ బిజెపి చాప్టర్ క్లోజ్

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ అశోక హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నాం. నాలుగు నెలలు ఆలస్యమైనా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నం. గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. గ్రామ సభలకు డిస్టర్బ్ చేస్తూ, ప్రజలను రెచ్చగొడుతున్నారు.పదేళ్లలో చేసింది లేదు, మేము చేస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారు.అర్హులను ఎంపిక చేసేందుకే గ్రామ సభలు.కాంగ్రెస్ శ్రేణులకే పథకాలు అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.అసలు లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ కూడా కాలేదు.ప్లాన్ ప్రకారం గ్రామసభలను అడ్డుకునే పనిలో గులాబీ శ్రేణులు ఉన్నారు.పేద ప్రజలకోసం రేషన్ కార్డులు, ఇండ్లు, పెన్షన్లు ఇస్తున్నాం.అబద్ధాలతో ప్రజలను రెచ్చగొట్టే వెదవలను కట్టేసి కొట్టండి.ఉద్యమాల పేరుతో కోట్లు కొల్లగొట్టి, ఇప్పుడు ప్రజలను రెచ్చగొడుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.జనవరి 26 నుండి మా పథకాలు అర్హులకు అందుతాయి.

తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ చాప్టర్ క్లోజ్.

పార్టీలో మిగిలిన నలుగురు మా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. బావా బామ్మర్దులు ఇద్దరు తలుపులు పెట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సిందే దున్నపోతుల్లా తిని బలిసిన నేతలు ఇప్పుడు లొల్లి చేస్తున్నారు పేదల



బతుకులు ఆగం చేసేలా ప్రవర్తిస్తే తోలు తీసి కట్టేస్తాం బీఆర్ఎస్ హయంలో జరిగిన అక్రమాలు మా ప్రభుత్వంలో జరగవు. కాంగ్రెస్ కు మంచిపేరు వస్తుంటే గులాబీ పార్టీ ఓర్చుకోవట్లేదు.హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోము.గ్రామ సభల్లో గొడవలు చేసేది బీఆర్ఎస్ నాయకుల తొత్తులు మాత్రమేపేదలను అయోమయానికి గురి చేసి పబ్బం గడుపుతున్నారు నాలుగు రోజులు ఆలస్యమైనా అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, మహమ్మద్ అబుబాకర్, వీరగంటి రవీందర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బంక సరళ, డాక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేరుశెనగ చేనులో మహిళా కూలీలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆప్యాయంగా పలుకరించారు. కూలీలు వేరుశెనగ చేనులో పనులు నిర్వహిస్తున్న క్రమంలో అటుగా వెళ్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కారు ఆపి వారి వద్దకు వెళ్లారు. కూలీలతో మమేకమై ముచ్చటించారు. పొలం పనులు ఏ విధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం రైతులకు పండగలా మారిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరించారు. అంతేగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేసారని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా తమ వద్దకు వచ్చి కూలీల కష్టాలు తెలుసుకున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ లేడి ఆరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఒంటరి ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడతున్న మహిళా దొంగను హనుమకొండ పోలీసులు గురువారం అరెస్టు చేసారు. నిందితురాలి నుండి సుమారు 15లక్షల 50 వేల రూపాయల విలువ గల 188 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ శివనగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న చెందిన కట్రోజు విజయ(50) భర్త కార్పెంటర్‌గా పనిచేస్తూ వచ్చిన అదాయంతో అతను మద్యం సేవిస్తుండంతో ఇంటి అవసరాలకు డబ్బు లేక పోవడంతో పాటు, ఇల్లు గడవడం కష్టం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకుంది. ఇందుకోసం బట్టలదుకాణాల్లో చీరల చోరీలతో పాటు బస్సులు, రైలు, ఆటోల్లో ఒంటరిగా ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని బంగారు అభరణాల చోరీలకు పాల్పడేందుకు నిందితురాలు సిద్దపడిరది. ఇందులో భాగంగా నిందితురాలు మొదటి సారిగా ఖమ్మం నుండి రైలులో వరంగల్‌కు వస్తున్న క్రమంలో తోలిసారి మహిళ బ్యాగల్ పర్సు చోరీకి పాల్పడి పోలీసులకు చిక్కి జైలుకు వెళ్ళింది. ఇదే రీతీలో నిందితురాలు ఇంతేజార్‌గంజ్ పరిధిలో7చోరీలకు, మట్టెవాడ,ములుగు



పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోప్పున హసన్‌పర్తి, కొత్తగూడెం, ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి చోప్పున మొత్తం 14 చోరీలకు పాల్పడి పలుమార్లు జైలు జీవితం గడిపింది. ఈ నాలుగు చోరీలపై ప్రత్యేక దృష్టి పెట్టిన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు టెక్నాలజీని వినియోగించుకోని నిందితురాలిని గుర్తించి ఆమె కదలికలపై నిఘా పెట్టారు. నిందితురాలి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ ఎస్. ఐ కిషోర్, అడ్మిన్ ఎస్. ఐ అశోక్ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుళు నారాయణ, రహూఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న, భాస్కర్ లను ఏసీపి అభినందించారు..

# ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం నగరంలోని ఇటీవల మరణించిన కుటుంబాలు కొత్తపెల్లి శ్రీనివాస్ అత్త, కామిశెట్టి కోటేశ్వరమ్మ భర్త , టీవీ అశోక్ తల్లి వీరు ,అకాల మరణం చెందినారని. వార్త తెలుసుకొని వారి గృహాలకెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలి

## జిల్లా కలెక్టర్ జీవో ప్రకారమే వేతనాలు చెల్లించాలి

## సిఐటియుజిల్లాకార్యదర్శిఎ.జె రమేష్




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

డైలీ వేజ్, కాంటినెంట్ ,పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు నిర్ణయిస్తూ 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలని, ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్కులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె రమేష్ , గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. భద్రాచలం సిఐటియు కార్యాలయంలో జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 64 ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం గిరిజన కార్మికులకు ద్రోహం చేయటమే అవుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడు నెలకు 26 010రూపాయల వేతనం పొందుతున్న డైలీ వేజ్ వర్కర్ జీవో నెంబర్ 64 అమలు చేస్తే జీతం నెలకు 11,700కు తగ్గిపోతుంది. జిల్లా కలెక్టర్ సర్కులర్ ప్రకారమే జీతాలు అమలు చేయాలని సిఐటియు ఇచ్చే పోరాటపు పిలుపుల్లో డైలీ వేజ్ వర్కర్లు భాగస్వాములు కావాలని కోరారు.

డైలీ వేజ్ వర్కర్ల ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీన హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ధర్నాతోటి ప్రభుత్వం జీవో 64 అమలును నిలిపివేయకపోతే నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధంగా ఉండాలని కోరారు. సమావేశానికి యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ అధ్యక్ష వహించగా నాయకులు పాయం ముత్తయ్య, మంగమ్మ, కౌసల్య, ముసలయ్య, పాపారావు, కనపరాజు, నాగమణి, ముసలయ్య, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పై జరిగిన దాడికి నిరసనగా భద్రాచలంలో ర్యాలీ




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

బ్రిడ్జి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి దళిత యువజన నాయకుడు పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు. బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర అటవీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డిసిసి అధ్యక్షులు వీరయ్య.ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఫోన్లో సమాచారం ఇచ్చి దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరడం జరిగింది. దాడి జరిగిన విషయంపై పూర్తి సమాచారం తీసుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు.

# బీసీ లా పాలిటి శాపంగా మారిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ వాసర్ల నాగమణి...



నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో కొత్తగూడెం జనవరి 23

నా బిసి ల జేఏసీ ఫోరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమా వేషానికి ఆల్ ఇండియా పంచాయాత్ పరిషత్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసర్ల నాగమణి మహిళా నాయకురాలు వోచిన సందర్భంగా మాట్లాడుతూ బిసిల జీవితంలో చాలా మార్పులు రావాల్సింది ఉందని ఆవేదన వెక్త పర్చారు 5 శాతం కూడా లేని వారికి 10.శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఎంతవరకు కరక్టు అని అన్నారు ఈ ప్రభుత్వాలు ఎలా అమలు పరుస్తున్నారు అని బీసీలు లకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు వల్ల బీసీ లు చాలా నష్ట పోవలసి వో స్తుందని వాపోయారు బీసీలు సమైక్యంగా ఉండి పోరాటాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుడు బీసీలను పాటించుకోవడం లేదని సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను పరిధి దాట కుంటు ఉన్నాయి అని తెలంగాణ ప్రభుత్వం లో కూడా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు బీసీ లా పాలిటి శాపంగా మారాయని బిసిల అధివృధికై మాన భారత రాజ్యంగంలో రిజర్వేషన్లు ఆర్టికల్ 15(4).16(4)ద్వారా సామాజి కంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు మిగతా వర్గాలతోపాటు సమానంగా ఎదగటానికి రాజ్యాంగం లో సామాజిక న్యాయం సమానత్వ సాధనలో కీలక సాధనలు అని భారత దేశ రాజ్యంగంలో నీ ఆర్టికల్స్ గురించి వివరించారు బీసీలు అన్ని వర్గాల ప్రజలను సమీకరించి చైతన్య పరచి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ల కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా మాల మాదిగలను వారి ఉపాకులలైన 59 ఉపకులాల ను ఒక తాటిపైకి తెచ్చి వర్గీకరణకు నా సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమస్యలు అనేవి అన్ని కులాల్లో ఉంటాయి కానీ మనందరం అన్నదమ్ముల కలిసి కూర్చొని మాట్లాడుకొని అన్ని విధాలుగా చర్చించుకొని వర్గీకరణ ను ఒక్క పరిష్కార మార్గం కు తేవాలని సహోదరులను కోరారు వర్గీకరణకు నా సంపూర్ణ మద్దతు ను తెలుపుతూ ఉద్యమానికి సహకరిస్తూ నే బడుగు బలహీన వర్గాల తో కలిసి సమైక్య పర్చు తూ పోరాటాలను చేస్తూ ఉంటేనే రాజ్యాధికారం చేపట్టాలని దీనికి బీసీ లు ఎస్సీ ఎస్టీ లు సహకరించాలని మనకు రాజ్యాధికరామే మనా కు అంతిమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డని మరొక్కసారి గుర్తు చేశారు మనం ప్రయత్నం చేస్తే సాధించ లేనిది ఏది లేదని ఐక్యంగా ఉంటే అన్ని సాధ్యమే అని తెలిపారు సమావేశాని కి ఒచ్చిన ప్రతి ఒక్కరి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి వర్యులు సీతక్క పై ఛానల్‌లో కథనం అర్థరహిత

## నిత్యం ప్రజల మధ్య ఉండే మంత్రి సీతక్క పై

## అక్కసు వెల్లుపుచుకోవడం బాధాకరం.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్



ములుగు నీలగిరి వార్త.

రాష్ట్రం నలుమూలల తిరుగుతూ ఇటు ప్రభుత్వ కార్యక్ర మాల్లో పాల్గొంటూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ పని చేస్తున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పై కథనం చాలా బాధాకరం అని జిల్లా గ్రంథాల య చైర్మన్ బానోత్ రవి చందర్ అన్నారు. జిల్లా అధ్య క్షులు పైడాకుల అశోక్ గారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రములో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షములో ఉన్న ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రజల మధ్య ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సీతక్క తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్న చానెల్ పై పిర్యాదు చేస్తామని శిలాఫలకాల కూ ల్చిన వ్యక్తులు ఎవ్వరో తెలిస్తే మాకు ఇవ్వాలని మా కార్య కర్తలు క్రమ శిక్షణ కలిగిన నాయకులు 10 ఏండ్లు అధికారము లేకపోయిన మంత్రి సీతక్క వెంట ఉన్నాం ఉ ంటాం కూడా రాష్ట్ర మంత్రిగా రాష్ట్రం మొత్తం తిరగక తప్పదు ఆయన వారానికి మూడు,నాలుగు రోజులు ములుగు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల కష్టాలు తెలుసుకొని మాకు అన్ని విధాలుగా చూసుకుంటున్నారు కొంత మంది దుర్మార్గులు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ఇలాంటి ప్రయత్నాలు మానుకోవాలని ఆయన అన్నారు శిలాఫలకలు

కూల్చడం ముమ్మాటికి బిఆర్ఎస్ పని అని మా కార్యకర్తలు ఇలాంటివి చెయ్యరనీ శిలాఫలకలు కూల్చిన దుండగులను గుర్తించాలని అదే విధంగా తప్పుడు కథనాలు చేసిన చానెల్ యాజమాన్యం మంత్రి సీతక్క కి క్షేమపన చెప్పాలని ఆయన డిమాండు చేశారు

ఈ కార్యక్రమంలోములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, %ుూజూ% చైర్మన్ చిక్కుల రాములు,మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, ఇమ్మడి రాజు యాదవ్,మాజీ ఉ ప సర్పంచ్ ఎల్లవుల అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి,సీనియర్ నాయకులు శంకర్ గారి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి, సీనియర్ నాయకులు ఓడ రాజు ,మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ ,మైనారిటీ నాయకులు షకీల్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్,నాయకులు కుమార్ యాదవ్,జిల్లా నాయకులు రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అర్షం రఘు,యూత్ నాయకులు ప్రశాంత్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం"అమలు చేయాలి

## సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి స్థలం లేనివారికి స్థలం కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, భద్రాచలం పట్టణంలో హడావుడిగా కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు సౌకర్యాలు కల్పించాలని, అర్హులుగా ప్రకటించిన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈరోజు జరిగిన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేయడం జరిగింది.

ఈరోజు భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధికారులను, స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును ఈ అంశాలపై సమాధానం చెప్పాలని ప్రశ్నించడం జరిగింది. భద్రాచలం పట్టణంలో సుమారు 2000 మంది వ్యవసాయ పనులకు పురుషోత్తపట్నం,తూరుబాక రెడ్డిపాలెం, గ్రామాలలోని పంట పొలాలకు కూలి పనులు చేయడం కోసం వెళ్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేయడానికి భద్రాచలం పట్టణంలో స్థలమే లేకపోవడంతో ఉపాధి పనులు చూపించలేని పరిస్థితి ఏర్పడిందని అందుకోసం ఉపాధి పనులతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని అన్నారు. సొంత స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో హడావుడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అక్కడ మంచినీళ్లు కరెంటు డ్రైను రోడ్లు ఎటువంటి సౌకర్యాలు లేవని, వెంటనే అక్కడ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు గ్రామ సభలో అర్హులుగా గుర్తించిన వారి పేర్లు మాత్రమే ప్రకటించారని వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 80,000 జనాభా గలిగిన భద్రాచలం పట్టణంలో ఒకే కేంద్రంలో గ్రామసభ జరపడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని వార్డులు వారిగా గ్రామసభ జరిపి ఉండాల్సింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు ఏ రత్నం, యస్ డి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు...

# సంక్షేమ పథకాల అమలు పట్ల ఆందోళన వద్దు

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార

## పౌరసంబంధాల శాఖామాత్యులు

## పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి -23:

సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తిరుమలాయ పాలెం మండలం కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, తిప్పారెడ్డిగూడెంలో 15 లక్షలతో, జల్లేపల్లి గ్రామంలో 30 లక్షలతో, హైదర్ సాయిపేట గ్రామంలో 25 లక్షలతో, పడమటితండ గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు, జోగులపాడు గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, చంద్రుతండ గ్రామంలో 13.30 లక్షలతో,మహమ్మదాపురం గ్రామంలో 20 లక్షల తో చేపట్టిన సీసీరోడ్లనిర్మాణపనులకుశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కేశవపురం గ్రామంలో రాబోయే 5 రోజులలో హైటెన్షన్ విద్యుత్ వైర్లకు సంబంధించి పనులు ప్రారంభమవుతాయని అన్నారు. 4 పథకాల అమలుకు సంబంధించి నిర్వహించిన గ్రామ సభలలో చదివిన జాబితా ఫైనల్ కాదని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. గ్రామ సభ జాబితాలో పేరు లేకపోతే ఆందోళన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ బాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ. సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీ ఆస్పత్రిలో ప్రాణాలకు భద్రతేది..?

## ప్రస్తుత సేవలందించడానికి అందుబాటులో

## లేని వైద్యులు.?





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

పినపాక ఆసుపత్రికి వచ్చినాక డాక్టర్లు ఉంటారని అనే నమ్మకం ఉండదు ఈలోపు ఊపిరి బిగ పట్టుకున్న ప్రాణం ఉంటుందో లేదో తెలియదు.. ఇలాంటి ధైర్య పరిస్థితికి నెలకొంటుందో పినపాక ఆసుపత్రి..?

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఏర్పాటుచేసిన ఈ దవాఖాన వైద్యులు లేక వెక్కిరిస్తుంది.?పినపాక మండల ఆస్పత్రిలో ప్రాణాలకు భద్రత కరువైంది ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గ్రామాలకు గిరిజన ప్రాంత వాసులకు అందుబాటులో ఉన్న ఈ ఆసుపత్రి దయనీయంగా మారింది.?

వైద్యులు అందుబాటులో ఉండక కావాల్సిన సౌకర్యాలు లేక గిరిజనలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.?

గిరిజన ప్రాంతాల నుంచి అనేకమంది వాసులు ఆసుపత్రికి వస్తుంటారు కానీ ప్రసూతి వైద్యులకు కనీసం ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేరు.? పినపాక ఆసుపత్రిలో కుక్కలు నిద్రిస్తున్న పరిస్థితి నెలకొంది.?

ఈ విషయం జిల్లా వైద్యశాఖ అధికారులకు కలెక్టర్ కి చెప్పిన ఉపయోగం లేదంటున్న స్థానిక వాసులు..?

# ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

## సమాజంలో అందరూ సమానులే అందులో మేము ఒక భాగమే

## మా జీవనోపాధి కోసమే భిక్షాటన చేస్తున్నాం

## ఎటువంటి ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లేదు

## పోలీసుల వేధింపులు సరైంది కాదు

## ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు దోమల మేరీ




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి 23 :

ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చెయ్యొద్దని, సమాజంలో అందరితోపాటు మేము కూడా ఒక భాగమేనని, ట్రాన్స్ జెండర్స్ అయినంత మాత్రాన చులకనగా, అవమానకరంగా బాధించడం సరైనది కాదని, కొందరు పోలీసు అధికారులు తమను నేరస్తులుగా ముద్ర వేసి ప్రతి అంశానికి వేధించడం మానుకోవాలని ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు దోమల మేరి ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోమల మేరీ మాట్లాడుతూ.. మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులమే తప్ప దొంగతనాలకు , ఇతర ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదని, ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎందుకంటే సమాజంలో మేము తేలికగా , చులకనగా కనిపించే వ్యక్తులుగా ఉన్నామని ప్రతి అంశానికి మమ్మల్ని బాధ్యుల్ని చేయటం మంచిది కాదని అన్నారు. ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం . ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడాలని విలేకరుల సమావేశంలో వేడుకున్నారు. సమాజంలో మేము కూడా ఒక భాగమేనని మమ్మల్ని గుర్తించి గౌరవించాలని ప్రాధేయపడ్డారు. ఈ విలేకర్ల సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ , ఈసీ నెంబర్స్ ఆర్ మాధురి , రూప , నాగమణి తదితరులు పాల్గొన్నారు .

# సాయిబాబా వారికి ఘనంగా సహస్రఘట్టభిషేకం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో గురువారం నాడు బాబా వారికి భక్తులచే సహస్ర ఘట్టాభిషేకం ఒక వెయ్యి ఎనిమిది బిందెలతో చేశారు.

ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు మిగతా సభ్యులు మరియు భక్తులు కలిసి పవిత్ర గోదావరి నది నుండి 11 బిందెలతో నీరు తీసుకువచ్చి బాబా వారికి మొదటగా అభిషేకం చేశారు తదుపరి ఆ బిందెలతో వచ్చిన భక్తులందరి చేత మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక 1008 బిందెల నీళ్లతో సహస్రఘటభిషేకాన్ని మరియు 108 లీటర్ల పాలతో ఘనంగా నిర్వహించారు. తదుపరి స్వర్ణ ఆభరణాలు ధరింప చేసి హారతి పాడారు. తెల్లం భీమయ్య ముత్తమ్మ వారి కుమార్తె సరోజిని 20వేల రూపాయలు అన్నదానానికి సమర్పించారు మిగతా భక్తుల విరాళాలు కూడా కలిపి మధ్యాహ్నం 800 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్‌లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా 27 డివిజన్లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, 27డివిజన్ ప్రజలు, యువకులు ,అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రహదారి భద్రత మాసోత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మద్యం సేవించి వాహనాలు నడుపారాదు అని రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా వ్యవహారించాలి అని ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులకి రహదారి అవగాహన గురించి చైతన్య పరచాలి అని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ రవాణా శాఖ కార్యాలయంకి వచ్చిన అర్జీదారులని ఉద్దేశించి రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ప్రసంగించారు. వేరొక కార్యక్రమంలో భాగంగా సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ. అఫ్రోజుద్దీన్ భిక్నూర్ టోల్ గేట్ వద్ద మరియు దోమకొండ గ్రామం లో ప్రసంగిస్తు రహదారి భద్రత ప్రమానాలు వాటి అవశ్యకతను పౌరులకి వివరించారు.